నిబంధనలు బేఖాతర్

- ఇష్టానుసారంగా తైబజార్ రుసుము వసూలు
- డీసీఎం, లారీల వద్ద వసూలు చేస్తున్న కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు, పాలకవర్గం



ఈ నెల 4న డీసీఎంకు రుసుం వసూలు చేసినట్లు ఇచ్చిన రశీదు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ తైబజార్ వసూళ్లలో సదరు కాంట్రాక్టర్ నిబంధనలు బేఖాతరు చేస్తున్నారు. తమ ఇష్టానుసారంగా రుసుము వసూలు చేస్తుడడంతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. డీసీఎం, లారీల వద్ద తై బజార్ ఫీజుల వసూళ్లు చేయొద్దని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని దీంతో గత సంవత్సరం తై బజార్ వసూలలో నష్టం జరిగినందున తననే రెన్యువల్ చేయాలంటూ అప్పటి కాంట్రాక్టర్ హైకోర్టును ఆశ్రయించాడు. ఫలితంగా హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులతో ఈ ఏడాది నిర్వహించాల్సిన తైబజార్ వేలం పాటను వాయిదా వేశారు. అయితే డీసీఎంలు, లారీలలకు తై బజార్ వసూళ్లు చేయలేదని సాకుతో స్టే తెచ్చుకున్న సదరు కాంట్రాక్టర్ ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా పలు డీసీఎంలు, లారీల వద్ద రుసుము వసూలు చేస్తున్నారు. నిబంధనలు విరుద్ధంగా రుసుము వసూలు చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు.

మున్సిపల్ ఆదాయానికి గండి

మున్సిపాలిటీకి స్థానికంగా లభించే ఆదాయ వనరుల్లో ప్రధానమైనది తైబజార్ వేలం. అయితే భువనగిరి మున్సిపల్ తై బజార్ వేలం పాట ఈ నెల మార్చి 29న నిర్వహించాల్సి ఉండగా తాత్కాలికంగా వాయిదా వేశారు. గత సంవత్సరం రూ.8.71 లక్షలు తైబజార్ వేలం పాటలో మున్సిపాలిటీకి ఆదాయం వచ్చింది. ఏడాది కాలంలో పట్టణ అభివృద్ధి చెందడంతో పాటు వివిధ రకాల వ్యాపారాలు పెరగడంతో ఈ ఏడాది సుమారు రూ. 12 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. కాగా ఈ ఏడాది తై బజార్ వేలం పాట వేయకపోవడంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడినట్లయింది.

డీసీఎం, లారీలకు ఫీజు వసూలు చేస్తే చర్యలు

గతంలో తై బజార్ టెండర్‌దారులు వసూల్లు చేయలేదని నష్టం వచ్చిందని స్టే తెచ్చుకున్నారు. మున్సిపల్ ఉత్తర్వుల మేరకు తై బజార్ వసూలు చేయాలి. డీసీఎం, లారీలకు ఫీజు వసూళ్లు చేస్తే రశీదును నేరుగా వచ్చి ఇస్తే చర్య తీసుకుంటాం.

–రామాంజులరెడ్డి, మున్సిపల్ కమిషనర్, భువనగిరి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం


పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

రాజాపేట : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని రేణికుంట గ్రామంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొద్దుల నగేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలన్నారు. పార్టీలో చేరినవారిలో బీఆర్ ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు నీరటి బాలనర్సయ్య, పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు రేగొండ జగన్నాథం, బీర్ఎస్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు గొర్రె మల్లేశం, నాయకులు రచ్చ చంద్రమౌళి ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, బుడిగె పెంటయ్య గౌడ్, నాగిర్తి రాజిరెడ్డి, రాంజీ నాయక్, గాడిపల్లి శ్రవణ్, కోరె వీరయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

రామన్నపేట : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, ఎంపీటీసీ ఎండీ రెహాన్, కాంగ్రెస్‌పార్టీ పట్టణఅధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, గోదాసు శిరీషాపృథ్వీరాజ్, జెల్ల వెంకటేశం, ఎండీ నాజర్, సాల్వేరు రోజాలింగం, ఎండీ అక్రం, బషీర్‌బేగ్, కేశవదాసు వెంకటేశం, లక్ష్మన్, మహబూబ్‌అలీ, కోట సుధాకర్ పాల్గొన్నారు.

మోటకొండూర్: కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఝిల్లంల సంజీవరెడ్డి ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శ్రీ పాండురంగస్వామి భజన మండలి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు చక్రాల నర్సింహ, ప్రధానకార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, సహాయకార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, కోశాధికారి పండరీనాథ్, భువనగిరి యాదగిరి, నోముల అశోక్, అశోక్, భారత గిరివాసు, సీత నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక


పాండురంగంగౌడ్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ నల్లపోచమ్మదేవి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్కూరి పాండురంగంగౌడ్, గౌరవ అధ్యక్షుడిగా కొయ్యడ నర్సింహ, గునిగంటి మల్లేశ్, తండ వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా డబ్బీకార్ సాహేశ్, భోగ చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శిగా బొడిగె లింగంగౌడ్, సహాయకార్యదర్శులుగా రాజారమేశ్, నక్క సత్యనారాయణ, వంగూరి పాండు, కోశాధికారిగా మాటూరి రామకృష్ణ, సభ్యులుగా చెర్కు అంజయ్య, తండ రమేశ్, రామిడి జంగారెడ్డి, మక్తాల కృష్ణ, రేపాక జగన్, తండ నర్సింహ, దొడ్డమోని ప్రభాకర్, బిజిలి కుమార్, శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, ఓంప్రకాశ్, బింగి పాండు, చేరాల చిన్న నర్సింహ, కుక్క కుమార్ ఎన్నికయ్యారు.

శివాలయ నిర్మాణానికి విరాళాలు అందజేత

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో పునర్నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి ఆదివారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు. హైకోర్టు అడ్వకేట్ ఎం.ఎ.రహీం రూ.25 వేలు, మోత్కూరు గ్రామానికి చెందిన ఆరె కృష్ణమూర్తి రూ.10 వేలు, సింగారపు మత్స్యగిరి రూ.21 వేలు, వెల్మజాల గ్రామానికి చెందిన సంగి మల్లయ్య రూ.10 వేలు, గుండాల గ్రామానికి చెందిన తాడిశెట్టి శ్రీనివాస్ రూ.10 వేల విరాళాలను దేవాలయ కమిటీకి అందజేశారు.

వెన్నుపోటు నాయకుల చేరికలను ఖండిస్తున్నాం


మాట్లాడుతున్న పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరిటౌన్ : గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన నాయకుల చేరికలను తీవ్రంగా ఖండిస్తున్నామని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేశం, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా వ్యవరిస్తూ కాంగ్రెస్ పార్టీలో చీలికలకు కారణమయ్యారని అన్నారు. అభిప్రాయం సేకరణ లేకుండా, గ్రామ కమిటీకి సమాచారం ఇవ్వకుండా అధిష్టానం ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, గ్రామ కమిటీ అనుమతి లేకుండా చేరికలు చెల్లవని పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరడం వారికి అలవేటనని ఎద్దేవా చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి దందాలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తారన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అవైస్‌చిస్తీ, సత్యనారాయణ, రఘుబాబు, ఎడ్ల శ్రీను తదితరులు ఉన్నారు.

ఘనంగా కాటమయ్య పండుగ


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఆదివారం కంఠమహేశ్వరస్వామి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంఠమహేశ్వరస్వామి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు మొకు, ముస్తాజులకు పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. వేడుకల్లో కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, తంగళ్లపల్లి కల్పన, దంతూరి జగదీష్, తీగల స్వామి, పాశం శివానంద్, కృష్ణారెడ్డి, నాజెం కృష్ణగౌడ్, ఎడ్ల శ్రీనివాస్, శోకం కృష్ణమూర్తి, నల్లమాస కుమార్ గౌడ్, శోకం రాజశేఖర్, కంచి మల్లయ్య, కంచి మహేష్ పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం


రెడ్లరేపాకలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న క్యామ మల్లేశం

వలిగొండ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం అన్నారు. ఆదివారం మండలంలోని టేకులసోమారం, రెడ్లరేపాక, పులిగిల్ల, వెలవర్తి, మొగిలిపాక, అరూరు, వేములకొండ, చిత్తాపురం, గొల్నెపల్లి, గోకారం, సంగెం, ఏదుళ్లగూడెం, నాతాళ్లగూడెం, వలిగొండ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖరెడ్డితో కలిసి నిర్వహించిన కార్యకర్తల సమావేశాలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొని మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే మోసాలను ప్రజలల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, రేపాక ప్రదీప్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, మొగుల్ల శ్రీనివాస్, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, కూనపురి కవిత, డేగల పాండు, కోడితాలా రాజు, మర్రి వెంకటేశం, బాండ నరేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుతో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం మండల నాయకులు బొర్ర నర్సింహ ఆధ్వర్యంలో చేపట్టిన బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన దళిత బంధును కొనసాగించాలన్నారు. కేసీఆర్ నాయకత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని క్యామ మల్లేష్‌ను అధిక మెజార్టీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూడిద రమేష్‌గౌడ్, జమాలుద్దీన్, శ్రీనాథ్, తునికి పోశెట్టి గౌడ్, మనుక రాజు, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల 2001–03బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చే సుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మో హ న్‌రెడ్డి, ఏడుకొండలు,రజనీష్, యాదయ్య పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే వారినే గెలిపించాలి


సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

భువనగిరి రూరల్ : ప్రజల పక్షాన పోరాడే ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ అన్నారు. ఆదివారం మండలంలోని అనాజీపురం గ్రామంలో ఏదునూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాల మోదీ పాలనలో దేశంలో అన్ని వెనకబాటుకు గురైందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, గునుగుంట్ల శ్రీనివాస్ గౌడ్, బొల్లెపల్లి కుమార్, లావుడ్య రాజు, అబ్దుల్లాపురం వెంకటేశ్, ఏదునూరి వెంకటేశ్, ముచ్చపతి బాలయ్య, జహంగీర్, షాబుద్దిన్, మహేందర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఎండీ జహంగీర్‌ను గెలిపించాలి

తుర్కపల్లి: ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర మహిళా కన్వీనర్ గొప్పని పద్మ అన్నారు. ఆదివారం ముల్కలపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి పోతరాజు జాహంగీర్, నాయకులు పెంటయ్య, తూటి వెంకటేశం, దేవరకొండ రాజు, కడియాల నాగులు, కోట నాగరాజు, కోట రవి, లక్ష్మీ, మణేమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఇంటింటి ప్రచారం

మోత్కూరు : సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ పట్టణంలోని సుందరయ్య కాలనీలో ఆ పార్టీ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి , సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, టౌన్ కార్యదర్శి గుండు వెంకటనర్సు, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, కందుకూరి నర్సయ్య, గుండు లక్ష్మి, యాకమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఇన్‌చార్జ్‌గా రఫి


ఎండీ.రఫీ

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పట్టణ కేంద్రానికి చెందిన ఎండీ.రఫిని నియమిస్తూ ఆ పార్టీ మైనార్టీ విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఇన్‌చార్జ్ ఫర్హన్‌అజ్మీ ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం ఎండీ.రఫీకి నియామక పత్రం అందజేశారు.

బాలెంల రమేష్‌కు ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డు

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన సుగతి ఫౌండేషన్ చైర్మన్ బాలెంల రమేష్ కు ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డు లభించింది. హైదరాబాద్ డాక్టర్ దేవుపల్లి రామానుజ రావు కళా మందిరంలో శనివారం రాత్రి జరిగిన మూడో సారి సినిమా తెలుగు ప్రీడి అవార్డు కార్యక్రమంలో ఆయనకు అవార్డు అందుకున్నారు. సుగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అవార్డు అందజేసినట్లు ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

సంస్థాన్ నారాయణపురం : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య ఆదివారం మునుగోడులో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, బాలకృష్ణ, ప్రేమ్‌చందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని లింగరాజుపెల్లికి చెందిన మాజీ సర్పంచ్ బొడిగ మైసయ్య ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆదివారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గంధమల్ల నర్సింహ, ఎర్ర మహేష్, రాఘువేందర్, పబ్బు భిక్షపతి, కాటయ్య, సాయిలు, రాములు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నిధానపల్లికి చెందిన పలువురు యువకులు ఆదివారం నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకుడు మందడి ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో వర్కాల శ్రీను, మల్లేశం, భరత్, సంతోష్, వినయ్, గణేష్, సూరజ్, గుణ, ప్రవీన్, సురేష్, రాజు, శ్రీను, అజయ్, , బాషమల్ల క్రాంతి, ప్రవీన్, సల్ల ఉపేందర్, వెంకటేష్, అక్కెనపల్లి ఉపేందర్, రాపోలు సుభాస్, బొడ్డు ఉపేందర్ ఉన్నారు.

రైతు సంక్షేమమే బీజేపీ ధ్యేయం


భువనగిరి : సమావేశంలో మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్


మోత్కూరు : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : రైతుల సంక్షేమమే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధ్యేయమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన కిసాన్ మోర్చా రైతు సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2014లో ఉన్న రైతాంగ ఉత్పత్తులు 2024నాటికి మూడు రెట్లు పెంచిన ఘనత నరేంద్ర మోదీకి దక్కుతుందన్నారు. వరి ధాన్యం ధర రూ.1200లు ఉంటే ప్రస్తుతం రూ.2020లకు చేరిందన్నారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను తామె మార్కెట్‌లో విక్రయించుకునే అవకావం ఉంటుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రధాన నరేంద్రమోదీ మరో సారి ప్రధాని కావాలంటే భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి అధ్యతక్షన జరిగిన కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పక్కీర్ రాజేందర్‌రెడ్డి, శివకుమార్, అశోక్‌గౌడ్, చందా మహేందర్‌గుప్తా, వెంకన్న, రవీందర్‌రెడ్డి, అబ్బయ్య పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలి

భువనగిరి : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పాత వివేరా హోటల్‌లో జరిగిన భువనగిరి పార్లమెంట్ ఎస్సీ మోర్చా సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్తలు పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మొగులయ్య, ఎస్సీ మోర్చా జాతీయ సభ్యులు వేముల అశోక్, పురుషోత్తం, మేడి కోటేష్, రవికుమార్, స్వామి, కృష్ణ, నాగరాజ్, స్వామి, సాయి, ప్రభాకర్, రమేష్ పాల్గొన్నారు.

దేశ భద్రతకు మోదీ ప్రభుత్వాన్ని గెలిపించాలి

తుర్కపల్లి : దేశం అభివృద్ధితో పాటు భద్రంగా ఉండాలంటే బీజేపీ ప్రభుత్వానికి ఓటు వేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భానోత్ శత్రునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని బద్దూతండాలో ఘర్‌ఘర్ బీజేపీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బత్తుల అనిల్‌కుమార్, మేకల గణేశ్‌యాదవ్, నరేంద్రనాయక్, మోహన్‌యాదవ్, సుమన్‌నాయక్, తదతరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

మోత్కూరు : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య ఆధ్వర్యంలో ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొణతం నాగార్జునరెడ్డి, నరసింహ రెడ్డి, గౌరు శ్రీనివాస్, చేకూరి మల్లేషం, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, దశరథ, మంజూల, యాకేష్, రమణ, మత్స్యగిరి, రాము, భాను, అనిల్, వెం కన్న, రాములు, మధు, సోమేశ్వరి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని టి. రేపాక, పారుపల్లి, పల్లెపహడ్, పల్లెర్లలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, తవిటి రాంరెడ్డి, కుమారస్వామి, సోమయ్య, బూడిద నర్సింహ, మల్లారెడ్డి, పరుశరాములు, వెంకటేషం పాల్గొన్నారు.

బూర నర్సయ్య గౌడ్ గెలుపునకు కృషిచేయాలి

బొమ్మలరామారం : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపునకు కృషిచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తూంకుంట గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. బీజేపీలో చేరిన వారిలో మోతే కృష్ణ, ఏలూరి పోశయ్య, నర్సింహ, అరిగే శ్రీనివాస్, డోకూరి నర్సింహ, చెట్కూరి చంద్రం, పర్వతపూర్ పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మర్యాల ఎంపీటీసీ కుర్మిండ్ల అనితా ఈశ్వర్ గౌడ్, రవిశంకర్,గుండ్ల గోపాల్, పాముల పర్తి నరేష్ చారి,బీమరి రాజు, పరిద మహేష్, ఆంజనేయులు, గాంధీ, వెంకటేష్,రాజయ్య, నాగేష్ పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో..

గుండాల : భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని మరిపడిగ గ్రామంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 258 బూత్‌లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం రాజు, యువకులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలిపించాలని కోరుతూ మున్సిపాలిటీలో ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ చిరిగె శ్రీనివాస్, దశరథ, కళ్లెం రాజు, భాస్కర్, సుభాష్, సోమయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పేదల గొంతుకైన బూర నర్సయ్య గౌడ్‌ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ తెలిపారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, రంగయ్య, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, కదారి అయిలయ్య, పోలేపల్లి భాస్కర్, కొండాపురం దుర్గయ్య, పర్నె శేఖర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, శివశంకర్, బొడ్డు మల్లేశం పాల్గొన్నారు.

రామన్నపేట : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం రామన్నపేట, వెల్లంకి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శివక్రిష్ణ, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, యాదయ్య, కట్కూరి భిక్షపతి, లింగయ్య, హరిబాబు, లింగస్వామి, మధు, రమేష్, రాజ్‌కుమార్, కూనూరు సుధాకర్, గట్టు బాల్‌రెడ్డి, మురళీ, మోటె చక్రపాణి, యాదగిరి పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

- జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

రామన్నపేట : అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం రామన్నపేటలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు బీఆర్ఎస్‌ను కోరుకుంటున్నారన్నారు. బలహీన వర్గాలకు చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపునకు పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీటీసీలు వేమవరపు సుధీర్‌బాబు, ఎండీ ఆమేర్, బందెల రాములు, పోతరాజు సాయి, బొక్క మాధవ రెడ్డి, కమ్మంపాటి శ్రీనివాస్, బత్తుల వెంకటేశం, సాల్వేరు అశోక్, పున్న వెంకటేశం, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే చాంద్, కోళ్ల స్వామి, రేఖ యాదయ్య, బందెల యాదయ్య, చల్ల సత్యప్రకాష్, గాదె ముకుందం, బొడ్డు అల్లయ్య, లవనం రాము, బాలగోని శివ, అమరోజు అనంతచారి, శ్రీనివాస్, బండ శ్రీనివాస్‌రెడ్డి, పున్న వెంకటేశం, పైళ్ల ప్రతాప్‌రెడ్డి, బుర్ర శ్రీశైలం, ఆవుల నరేందర్, మోటె నరేష్ పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

వలిగొండ : మండలకేంద్రంలో పెద్దిరాజు పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కల్యాణం జరిపించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బోళ్ల శ్రీనివాస్, కుందారపు కొమురయ్య, చెరకు శివయ్య, బోళ్ల రాం చంద్రమ్, సతీష్, కాసుల వెంకన్న, రాజు, బోళ్ల భాస్కర్, కూర రవీందర్,కూర వెంకటేష్, తాళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.


బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

ఇష్టానుసారంగా హరితహారం చెట్ల నరికివేత!


చెట్లను తొలగించి ఏర్పాటు చేసిన బోర్డు


హరితహారంలో మొక్కలు నాటిన అప్పటి కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు (ఫైల్)

భువనగిరిటౌన్ : రెండో విడత హరితహారంలో భాగంగా భువనగిరి పట్టణంలోని 12 వార్డు పరిధిలో గతంలో అప్పటి కలెక్టర్, ఎమ్మెల్యే, పలువురు అధికారులు మొక్కలు నాటారు. నాలుగు సంవత్సరాల క్రితం నాటిన మొక్కలు ప్రస్తుతం పెరిగి పెద్దవై బాటసారులకు నీడనిస్తున్నాయి. ఇక్కడ ఇండ్రస్ట్రీయల్ ఏరియా కూడా ఉంది. ప్రస్తుతం ఆ చెట్లను ఓ హోటల్ యజమాని అనుమతి లేకుండా నరికివేసి నేమ్ బోర్డు పెట్టాడు. రోడ్ల వెంట ఉన్న చెట్లను ఇష్టానుసారంగా నరుకుతున్నా మున్సిపాలిటీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పట్టణంలో అనుమతి లేకుండా ఎక్కడపడితే అక్కడ నేమ్ బోర్డులు పెట్టినా కూడా ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మున్సిపాలిటీ చట్టం ప్రకారం వాణిజ్య ప్రకటన బోర్డు ఏర్పాటు చేయాలంటే ముందుగా మున్సిపాలిటీ అనుమతి తీసుకోవాలి. అధికారులు ఆ ప్రదేశాన్ని తనిఖీ చేసి అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో అలాంటి చర్యలు ఏమీ జరగనట్లు కనిపిస్తోంది. ఒక వేళ మున్సిపాలిటీ అధికారులు నేమ్ బోర్డు ఏర్పాటుకు అనుమతి ఇస్తే మాత్రం.. చెట్లను నరికవేసి బోర్డు ఏర్పాటు చేసుకోవాలని ఎలా చెబుతారని పలువురు పర్యావరణ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు.

‘కోడ్’ అమలుపై నిర్లక్ష్యం

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ ఆత్మకూరు(ఎం) మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల చిత్రపటాలను తొలగించలేదు. మండలంలోని కూరెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీ ఫొటో ఉన్న క్యాలెండర్‌ను ఇప్పటికీ తొలగించలేదు. అదేవిధంగా పాల కేంద్రం భవనంపై అప్పటి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరు గల వాల్ పెయింటింగ్‌కు పూర్తిస్థాయిలో ముసుగు కప్పలేదు.

– ఆత్మకూరు(ఎం)


పాలకేంద్రం భవనంపై ముసుగు కప్పని వాల్ పెయింటింగ్